ఎన్నికల ప్రచారం పాట ఆవిష్కరించిన ఎమ్మెల్యే అశోక్

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని ఎమ్మెల్యే అశోక్ క్యాంప్ కార్యాలయం రామయ్య పుట్టుగలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారం పాటను ఆవిష్క రించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు కొర్రాయి వాసు యాదవ్ సమర్పణలో విజయవాడకు చెందిన రంగం రాజేష్ రచించి స్వరపరిచిన గరం గరం పసుపు స్వరం అనే తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచార పాటను ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు బెందాళం రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కోర్రాయి వాసుదేవరావు, బెందాళం తిరుమలరావు, సదానంద్ రౌలో, మణి చంద్ర ప్రకాష్, ఎస్ వి రమణ, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు పాటిద్దాం

- వడదెబ్బవలన సంభవించే మరణాలను అరికడదాం
- జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ

విశాలాంధ్ర - పలాస/ పాతపట్నం/ సారవకోట: వేసవి తీవ్రత వలన శరీరంలో ఉష్ణో గ్రతలు పెరిగి వడదెబ్బకి గురై ఒక్కోసారి మరణాలు కూడా సంభవించవచ్చని, కావున వాటిపట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ వారి ఆదేశాలననుసరించి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి మీనాక్షి సూచనలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారి పైడి వెంకట రమణ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు వడదెబ్బ నివారణ చర్యలలో భాగంగా ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోను, విలేజ్ హెల్త్ క్లినిక్ లోను, అంగన్వాడీ సెంటర్స్ లోను, ఆశ వర్కర్స్, ఫీల్డ్ వర్కర్స్, సచివాలయం లోను కూడా ఓఆర్ఎస్ పాకెట్స్ ను ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు సర్ఫరా చేయడం జరిగింది. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముద్రించిన బ్యానర్లను, గోడపత్రికలు, కరపత్రాలను అన్ని పీహెచ్సీలకు సరఫరా చేసి వడదెబ్బ నివారణకు ప్రజలకు అవగాహన పెంపొందించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈరోజు పలాస మండలం వెంకటాపురం పి.హెచ్.సిలో, సారవకోట మండలం సారవకోట పీహెచ్సీలో, పాతపట్నం మండలం బైదలాపురం పీహెచ్సీలలో బ్యానర్లను, గోడ పత్రికలు, కరపత్రాలను ప్రద ర్శించారు. ఈ సందర్భంగా మాస్ మీడియా అధికారి మాట్లాడుతూ వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు దృష్ట్యా శరీరంలో ఉష్ణో గ్రతలు పెరిగి మెదడుపై ప్రభావం చూపుతుందన్నారు. తద్వారా మెదడులోని ఉష్ణోగ్రత నియంత్రించే కేంద్రం (హైపో థలామస్) దెబ్బతిని వడదెబ్బకు గురి అవుతారని తెలిపారు. దీనినే "హీట్ స్ట్రోక్" లేదా 'సన్ స్ట్రోక్"(వడదెబ్బ) అంటారని గుర్తుచేశారు. ఇది అత్యంత ప్రమాద కరమని, ప్రాణాంతకమని వివరించారు. వడదెబ్బకు గురైన వారిలో చెమట పట్టకపోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణకు పుట్టడం, మగత నిద్ర లేదా కలవరింతలు, ఫిట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి వంటి లక్షణాలుం టాయన్నారు. ముఖ్యంగా శరీరంలో ఎక్కువ వేడి ఉత్పత్తి కావడం, శరీరం ఉష్ణాన్ని కోల్పోవడం వడదెబ్బ తగలడానికి గల కారణాలనమన్నారు. 65 ఏళ్ల వయస్సు పైబడిన వారు, గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులు, గుండెజబ్బులు, అధిక రక్తపోటుతో బాధపడుతున్నవారు ఎక్కువగా వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా గొడుగు వాడటం, తెలుపురంగు లేదా పలుచటి చేనేత వస్త్రాలను ధరించడం, తలకు టోపీ లేదా రుమాలు వాడడం, వేడిగాలులు తగలకుండా చూసుకోవడం వంటివి చేయాలని సూచించారు. శీతల పానీయములు, మంచు ముక్కలు వాటిని తీసుకోరాదని, ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు ఒక గ్లాసు మంచినీరు త్రాగడం ఉత్తమమని వివరించారు. రోజులో వీలైనన్ని ఎక్కువసార్లు చల్లని మంచినీరు త్రాగడం, ఎండలో తిరిగే సమయంలో చల్లని నిమ్మరసం, కొబ్బరి నీరు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని అన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి చేర్చడం, చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం తుడవడం, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకు చేయడం, ఫ్యాను గాలి లేదా చల్లని గాలి తగిలేలా ఉంచడంతో పాటు ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోజు ద్రావణం లేదా ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణము (ఓ.ఆర్.ఎస్) త్రాగిం చడం వంటి పనులు చేపట్టా లన్నారు. వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించ కూడదని, వీలైనంత త్వరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిం చాలన్నారు. ప్రజలు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు వహించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలాస మండలం వెంకటాపురం పిహెచ్సి వైద్యాధి కారిణి డా. పి అంజలి, ఎమ్.పి.హెచ్.సి వెంకట రావు, సారవకోట పిహెచ్సి డా వి దేవికా, పిసొమ్య, సి.ఇ.ఓ పద్మావతి, చిన్నా రావు, అరవింద కుమారి, బైదలాపురం పీహెచ్సీ డా సత్యవాణి, రాజులమ్మ, గౌరీ శంకర్, పార్వతి, అనసూయమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు శ్రీనివాస్ సహాయం

విశాలాంధ్ర - సోంపేట : వేసవి తాపంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న నేపథ్యంలో పట్టణ శివారున నివశిస్తున్న పలు పేద కుటుం బాలకు రోటరీక్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు సోమవారం పండ్లు, రొట్టెలు, బిస్కెట్లు, గ్లూకోజ్ వంటి పదార్థాలను పంపిణీ చేశారు. వేసవిలో జాగ్రత్తలు పాటించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ కార్యదర్శి పి.వి.కృష్ణారావు, సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

పదిలో మండల టాపర్ బోరుభద్ర విద్యార్థి జాహ్నవి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సోమవారం విడుదలైన పదవ తరగతి పరీక్షలలో సంతబొమ్మాళి మండలము బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జవ్వాది జాహ్నవి 587 మార్కులు సాధించి మండలంలో టాపర్ గా నిలిచినట్లు ప్రధానోపాధ్యాయులు పాగోటి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం మిఠాయి తినిపించి అభినందనలు తెలియ జేశారు. చెక్క సంధ్య 583, పందిరి ఓంకార్ 580 సాదించారు. 500 మార్కులు పైబడి 26 మంది సాధించారు. పరీక్ష కు హాజరైన విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాదించారు. అలాగే దండుగోపాలపురము ఉన్నత పాఠశా లలలో లో 10వ తరగతి పరీక్షలులో ఉత్తమ మార్కులు సాదించిన విద్యార్థాదులకు ప్రదానో పాధ్యాయులు కె.చైతన్య, ఉపాధ్యాయులు విద్యార్థులకు మిఠాయిలు తినిపించారు., అప్పిని. కీర్తన కు . 579, అలజంగి షణ్ముఖ ప్రియ కు 575, లమ్మత ధ్రువ 570 కు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని హెచ్ ఎం తెలిపారు. 550మార్కులు కి పైగా 14మంది, 500 మార్కులుకి పైగా 36 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. అలాగే సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 161 మంది పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణత కాగా, సాధు దేవి కు 581మార్కులు రాగా, తంగి జగదీశ్ కు బరాటం కామరాజు స్వీట్ లు తిని పించారు. 560మార్కులు కి పైబడి 12 మంది సాధించారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు బాడాన రాజు, తూట భాస్కరరావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

17వ వార్డులో సూపర్ సిక్స్ ప్రచారం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : సోమవారం స్థానిక 17వ వార్డు పరిధిలో తెలుగుదేశం, బి.జె.పి, జనసేన కూటమి అభ్యర్థుల విజయానికి ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ వార్డు ఇన్ఛార్జి జన్నెల సంతోష్, జిల్లా ముస్లిం మైనార్టీ విభాగం ఉపాధ్యక్షులు ఎమ్డీ జిలానీ, జనసేన ఇన్ఛార్జి కర్రి నాగరాజుల సమన్వయంతో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జి దాసరి రాజు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్య దర్శులు కాళ్ళ ధర్మారావు, నందిక జానకి రావుల పర్యవేక్షణలో ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలిసి కూటమి ప్రభుత్వం వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, ఎమ్పీ కింజరాపు రామ్మోహన్ నాయుడులను గెలిపించుకోవడానికి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రతీ కుటుంబానికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు.

మద్యపానం అంటూ మహిళల్ని మోసం చేశావు

జగన్‌పై విరిచికపడ్డ కింజరాపు రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర - పోలాకి : ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చే సత్తా లేక మద్యపానం నిషేధం చేస్తామని చెప్పి మహిళలని మోసం చేశావని జగన్‌పై శ్రీకాకుళం పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కింజరపు రామ్మోహన్ నాయుడు విరుచుకుపడ్డారు. సోమవారం పోలాకి మండలంలో రాజపురం గ్రామంలో ఎన్నికల ప్రసార కార్యక్రమంలో ఓటర్లను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు ఇవ్వలేక పరిశ్రమలు తెచ్చుకోలేక చేతకాని ప్రభుత్వంగా మారిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన 60 రోజులలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులు పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారు. నరసన్నపేట ఉమ్మడి పార్టీల అభ్యర్థి బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా చేసిన స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలో శాశ్వత పనులు చేపట్టలేక చేతకానితనంగా నిలిచారని పెద్దవా చేశారు. కార్యక్రమంలో డిసిసిబి మాజీ అధ్యక్షులు డోల జగన్ మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం సమ్మకం గల నాయకుడు బగ్గు రమణ మూర్తిని కితాబు ఇచ్చారు. తన తండ్రి లాంటి వ్యక్తిత్వం గల వారిని ఆయనతో పయ నిస్తానని అన్నారు. గుప్పెడుపేట రాజ పురం గుల్లవానిపేట కొత్త రేవు జోగంపేట అంపలాం గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వ హించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మిరియపల్లి వెంకటప్పలనాయుడు జనసేన పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ నాయకులు కరు కోలా రామారావు జనసేన మండల పార్టీ అధ్యక్షులు నందు పల్లి దండాసి వారాది వరలక్ష్మి తెలుగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షులు లబ్బ ధనలక్ష్మి నియోజక వర్గ పార్టీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

తైక్వాండో విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ ప్రదానం

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : నగరంలోని స్థానిక పురుషుల డిగ్రీ కళాశాల ప్రాంగ ణంలో ఆది వారం 17 మంది విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రిమ్స్ ఆసుపత్రి రిమ్స్ ఆసుపత్రి ఆర్థో అసిస్టెంట్ ప్రొఫెసర్ కారె సంజీవరావు మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం అనేది చాలా కష్టతరమైన విద్యని, మార్షల్ ఆర్ట్స్ విద్యను అభ్యసించడం వలన ఆత్మ రక్షణతో పాటు, శారీర దారుఢ్యం, మానసిక ఉల్లాసం ఉంటుందని, నేటి పరిస్థితుల్లో తైక్వాండో నేర్చుకోవడం వలన మహిళలు తమకు తాము రక్షించుకొనుటకు ఎంతగానో దాహెూదపడతాయని అన్నారు. తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు మాట్లాడుతూ చదువుతోపాటు తైక్వాండో నేర్చుకోవడం వలన విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్యవంతులుగా, శక్తివంతులుగా ఉండగలరని, బ్లాక్ బెల్ట్ టెస్టకు ఎంపికయి 17 మంది క్రీడాకారులు బ్లాక్ బెల్ట్ పొందడం అనేది సంతోషకరంగా ఉందని అన్నారు.

బ్లాక్ బెల్ట్ అందుకున్న వారిలో... పొన్నాన జితేంద్ర, రూపా నరేంద్ర నాయుడు, కరే సాక్షిత్, పురపు వెంకట రమణ, పెద్దిని గగన్, గొల్ల రోహిత్, బొజ్జ దేవిప్రియ, వరద లిఖిత్ కుమార్, వరద చాతుర్య, దువ్వు త్రివేణి, దువ్వు లీలామాదవ్, కోరుకొండ మిధున శ్రీ, మెరక జోషికా, దువ్వు తనోజ్, మెట్టా సంజన, చైతన్ సీపాన, సింహాద్రి యోగేశ్వరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఊసు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శివకుమార్, కురిటి తారకరామా, కొమర మోహనకృష్ణ, రెడ్డి సాయిరాం, సకుముల శివాజీ, లోకేష్, లక్ష్మన్నతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభ్యర్థి తీరుపట్ల పలు అరోపణలు

విశాలాంధ్ర - జలుమూరు : నరసన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు మరియు సిపిఐ, సిపిఎం నాయ కులు సిపిఐకి చెందిన అరవింద్ నరసన్న పేటలో సమావేశమై కాంగ్రెస్ అభ్యర్థి తీరు పట్ల పలు ఆరోపణలు చేశారు. సోమవారం ఎవరికీ తెలియకుండా నామినేషన్ దాఖలు చేయటం అనేది సర్వత్ర ఖండించదగ్గ విషయమని వీళ్ల మాట్లాడు కోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐకు చెందిన కరుణ వీరుడుచ కాంగ్రెస్కు చెందిన పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి నామినేషన్‌కు జన ఉప్పెన



విశాలాంధ్ర - పాతపట్నం : నియోజకవం కేంద్రపాతపట్నంలో సోమవారం పాతపట్నం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి జన సంద్రంతో పాత పట్నం తహసీల్దార్ కార్యాల యంలో రిటర్నీం గ్ అధికారి ఎం అప్పారావు కు నామినేషన్ పత్రాలను అందజేశారు. నామినేషన్ సందర్భంగా వైసీపీ క్యాంప్ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు జనసునామీతో రెడ్డి శాంతి ర్యాలీ నిర్వహించారు. వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి వెనుకే నియోజకవర్గ ప్రజలు నాయకులు ఉన్నారన్న రుజువు చేశారు. ఉదయం 9 గంటలనుంచి మధ్యాహ్నం 2.30 గంటలవరకు రహదారి పొడువునా వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తు న పాల్గొని జాననీరాజనాలు పలికారు. పాతపట్నం నియోజకవర్గం రెడ్డి శాంతి అడ్డా లా మార్చారు,ఈసందర్భంగా వైసీపీ అభ్యర్థి రెడ్డి శాంతి మాట్లాడు తూ సీఎం జగన్ మోహన్ రెడ్డి తోనే సుపరిపాలన సాధ్యమని జగన్ మోహన్ రెడ్డి పాలన మళ్ళీ వస్తుందని జగన్ మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర భవిష్యత్తు ముడి పడి ఉందని ప్రజలు మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి పాలనే కావాలని కోరుకుంటున్నారని ఆమె కొనియాడారు, పాతపట్నం నియోజకవర్గం లో 50 వేల మెజారిటీ తో మళ్ళీ ఫ్యాన్ ప్రభంజనం సృష్టి స్తుందని రెడ్డి శాంతి అన్నారు, జిల్లా వైసీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడు చూ శ్రీకాకుళం పార్లమెంట్ తో సహా 8 అసెంబ్లీ సీట్లు ను భారీ మెజారిటీ తో వైసీపీ అసెంబ్లీ అభ్యర్థులు గెలుపొందడం జరుగుతుందని ఆయన అన్నారు, పాలవలస రాజ శేఖరం,ఎం ఎల్సి పాలవలస విక్రాంత్, రెడ్డి శ్రవణ్ కుమార్,5 మండలాలు కు చెందిన నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం, జగన్మోహన్‌రెడ్డి బస్సు యాత్ర విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 24వ తేదీన శ్రీకాకుళం జిల్లాలో పాల్గొంటున్న బస్సు యాత్రను విజయవంతం చేయాలని జిల్లా వైసిపి అధ్యక్షులు, నరసన్నపేట సిట్టింగ్ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ కోరారు. సోమ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 23వ తేదీనాడు ఎచ్చెర్ల చేరుకొని, అక్కడ రాత్రి బస చేస్తారని, రెండవ రోజు 24వ తేదీన శ్రీకాకుళం, నరసన్నపేట నియోజకవర్గాల మీదుగా బస్సు యాత్ర కొనసాగుతొందని అన్నారు. అనంతరం టెక్కలి చేరుకొని మేమంతా సిద్ధం పేరుతో ప్రచార సభలో పాల్గొని బస్సు యాత్ర ముగిస్తారని తెలిపారు. ఈ పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైసిపి పార్టీ శ్రేణులు, మహిళలు, ప్రజలు హాజరై, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కృష్ణదాస్ కోరారు.

ఎన్నికల శిక్షణకు హాజరుకాని 77 మందికి నోటీసులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఇటీవలే నిర్వహించిన సాధారణ ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరైన 77 మంది పోలింగ్ అధికారులపై జిల్లా ఎన్నికల అధికారి (డీఈఓ), కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ చర్యలు తీసుకున్నారు. ఎన్నికల విధులను తెలియజేసేందుకు ఈనెలలో ప్రిసైడింగ్ ఆఫీసర్ (పీఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ (ఏపీఓ)లకు జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా నిర్వహించిన శిక్షణ తరగతులకు 77 మంది గైర్హాజరవడంతో వారిపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఎందుకు రాలేక పోయారో రెండు రోజుల్లోగా లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలని ఆయా అధికారులకు తాఖీదులు పంపారు. ముస్ముందు ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

ప్రారంభమైన పీజీఎల్ఎల్బి పరీక్షలు

విశాలాంధ్ర - ఎచ్చర్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల పిజి నాలుగు ఎల్ఎల్బి (మూడేళ్ల , ఐదేళ్ల) మొదటి సెమిస్టర్ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి వర్సిటీ కేంద్రంగా ఈ పరీక్షలు ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతున్నాయి . వర్సిటీ రెక్టార్ పరీక్షలు చీఫ్ ఆర్ట్స్ ప్రొఫెసర్ బి అడ్డయ్య పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు ఎలాంటి మాస్ కాపీయంగు లేకుండా పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు తొలిరోజు ఆర్ట్స్ లా కోర్సులకు 383 మంది సైన్స్ కోర్సులకు 314 మంది విద్యార్థులు హాజరయ్యారు కాగా వర్సిటీలో మధ్యాహ్నం నిర్వహించిన పీజీ డిప్లొమా ఇన్ యోగా రెండో సెమిస్టర్ పరీక్షలకు 15 మంది హాజరయ్యారు పరీక్షల చీఫ్ సైన్స్ డాక్టర్ కే స్వప్నవాహిని అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ డాక్టర్ జి పద్మారావు పర్యవేక్షించారు ఈ పరీక్షలు ఈనెల 30వ తేదీ వరకు జరగనున్నాయి.

ఇంటిపై నుంచి జారి పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - మందస : నిద్రమైకంలో ఇంటి శ్లాబ్‌పై నుంచి జారిపడి వ్యక్తి చెందిన సంఘటన మండలం బైరిసారంగపురంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు అందించిన వివరాలిలా ఉన్నాయి. పాతపట్నం మండలం ఖగువాడ గ్రామానికి చెందిన బొడ్డు చంద్రశేఖరం (50) బైరిసారంగపురంలో అద్దె ఇంట్లో నివాసముంటూ ఆర్.ఎం.పి వైద్యుడిగా రెండేల్లుగా విధులు నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో ఇంటి శ్లాబ్‌పై నిద్రిస్తున్న చంద్రశేఖరం నిద్రమైకంలో ఇంటిపై నుంచి జారపడి తలకు పూలకుండి తగిలి తీవ్ర గాయాలపాలై మరణించినట్లు తెలుస్తోంది, ఇంటి నుంచి దుర్వాసన రావడంతో మృతదేహాన్ని ఆదివారం రాత్రి స్థానికులు గుర్తించి మందస పోలీసులకు సమాచారం అందించారు. మృతుని భార్య చామంతి 8 ఏళ్ల క్రితం మరణించింది. ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ సంఘటనపై మందస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బంటుపల్లి పంచాయతీ అభివృద్ధికి పాటుపడతా : ఎమ్మెల్యే గొర్లె

విశాలాంధ్ర - రణస్థలం : బంటుపల్లి పంచా యతీ కంబాలపేట గ్రామంలో బంటుపల్లి పంచాయతీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులుతో ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ మాట్లాడుతూ బంటుపల్లి పంచాయతీ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. కార్యకర్తలకు అండగా నిలుస్తామని అన్ని విధా లుగా సహకరిస్తామని ఏ సమయంలో అయినా ఆపద వస్తే తక్షణమే అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష మాయలో పడవద్దని సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ అభివృద్ధికి గుర్తించి మరొకసారి సీఎంగా జగన్మోహన్ రెడ్డిని, నన్ను ఎమ్మెల్యేగా, విజయ నగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యకర్తలకు భరోసా కల్పించి, అండగా నిలిచే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, రణస్థలం మండలంఎంపీపీ ప్రతినిధి పిన్నింటి సాయికుమార్, జడ్పీటీసీ టొంపల సీతారాం, మండల. పార్టీ అధ్యక్షులు మహంతి పెద్ద రాముసాయుడు, జే.సి.యస్ ఇంచార్జ్ చిల్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి బుజ్జి, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు మహంతి చిన్న రామునాయుడు, మండల యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి బంగార్రాజు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశపు ముకుందరావు, పాశపు వెంకటరావు, పిన్నింటి లక్ష్మునాయుడు, గొర్లె శ్రీనువాసరావు, ముంగం అప్పలరాజు, కొంపెల్ల అప్పారావు, ముంగం సురేష్, వెలిచేటి సుధ, టొంపల ఈశ్వరరావు,యండ తవుడు, టొంపల ఆదినారాయణ,బంటుపల్లి పంచాయతీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

పదిలో మెరిసిన విద్య కుసుమాలు

ఒకే పాఠశాల నుండి ఒకటి, రెండు, మూడు స్థానాలు

విశాలాంధ్ర - మెళియాపుట్టి : ప్రభుత్వం సోమవారం నాడు విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండలంలో జిల్లా పరిషత్ హై స్కూల్, ఆశ్రమ పాఠశాలు, కేజీబీవీ తదితర 16 పాఠశాలలలో 678 మంది విద్యార్థులు హాజరై 631 మంది 95.97 శాతం విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారని మండల విద్యాశాఖధికారులు తెలిపారు. వారు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. 16 పాఠశాలల నుండి 311 మంది విద్యార్థులకు 286 మంది, 367 మంది విద్యార్థినిలకు 345 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. కోసమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జి.టి. డబ్ల్యూ.ఏ.హెచ్.ఎస్. పి.ఎల్. పురం, జి.టి.డబ్ల్యూ.ఏ.హెచ్.ఎస్. నేలబంతు, జి.టి.డబ్ల్యూ.ఏ.హెచ్.ఎస్. బందపల్లి, ఏ.పీ.టీ.డబ్ల్యూ.ఆర్.ఎస్. పెద్దమడి, పాఠశాలలో నూటికి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని, జి.టి.డబ్ల్యూ.ఏ.జి.హెచ్.ఎస్. పెద్దమడి 97.50 శాతం, కరజాడ హై స్కూల్ 97.14, మెలియాపుట్టి హై స్కూల్ 94.74, గోప్పిలి హై స్కూల్ 92.54, చాపర హై స్కూల్ 89.57, నడసంద్ర, భరణికోట పాఠశాలలు 85.71శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. కోసమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి మామిడి సోనియా 592, బోయిన లాలస 587, బొచ్చు క్రాంతి కిరణ్ 583 మార్కులు సాధించి మండలంలో ఒకటి, రెండు, మూడు స్థానాలను కైవసం చేసుకున్నారన్నారు. మెలియాపుట్టి హై స్కూల్ నుండి సుభశ్రీ జెన్న 574, కేజీబీవీ పాఠశాల నుండి ప్రచి బిస్వాల్ 564, చాపర నుండి జమ్మన హేమలత 571, జాడుపల్లి నుండి ఆర్. దివ్య, కె. వాసవిలు చేరో 513, పి ఎల్ పురం నుండి సిహెచ్. కీర్తి 569, పెద్ద పద్మాపురం నుండి బి. వేణుగోపాల్ 567, కరజాడ నుండి దాసరి సూర్య కుమార్ 543, బి. మధు 536, డి. ధర్మతేజ 526, మార్కులు సాధించారన్నారు. పరీక్ష ఫలితాలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించడం పట్ల విద్యార్థులను శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ఆ దశగా కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు.

జీవరాశి మనుగడకు భూమిని రక్షించుకోవాలి

విశాలాంధ్ర - పలాస : భూమిని రక్షించుకోవడం ద్వారానే జీవ రాశి మనుగడకు సాధ్య మవుతుందని బ్రహ్మణతర్లా ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కొర్ల వైకుంఠరావు అన్నారు. సోమ వారం బ్రాహ్మణతర్లా ఉన్నత పాఠశాలలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా పాఠశాల జాతీయ హరితదళ్ క్లబ్, జూనియర్ రెడ్‌క్రాస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ధరిత్రి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు గ్లోబిని చేతులో పట్టుకొని దాని చుట్టూ మానవహారం ఏర్పడి భూమిని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిపై మాత్రమే జీవరాశి మనుగడ సాగించడానికి అవకాశముందని, ఇతర గ్రహాలపై ఇందుకు అనుకూలమైన వాతావరణం లేదని, సమస్త జీవ కోటి భారాన్ని మోసేది భూమి అన్నారు. భూమి పరరిక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వలేదని, భూమికి హాని కలిగించే పరిస్థితులు తీసుకు రావద్దన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ సమన్వయకర్త కె.శ్రీనివాసరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపించండి : లొడగల కామేశ్వరరావు

విశాలాంధ్ర - కాశీబుగ్గ : గత ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, ప్రజలకు చేస్తున్న ఇబ్బందులను ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గౌతు శిరీషాను గెలిపించే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలని టీడీపీ రాష్ట్ర బి.సి సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వర రావు అన్నారు. కాశీబుగ్గలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి వార్డులో ఇంటింటికి వెళ్లి టీడీపీ అభ్యర్థులు శిరీషా, ఎం.పి రామ్మోహనాయుడులకు ఓటు వేసే విధంగా ప్రచారం చేపట్టాలన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు గురిటి సూర్యనారాయణ, పైల చక్రధర్, జి.చంద్రరావు, దువ్వాడ మురళీలు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో జ్యోతిరావుపూలే విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థిని విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించడం హర్షనీయమని మహాత్మా జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి స్వరాజ్య లక్ష్మి అన్నారు. శ్రీకాకుళం నగరంలోని హయత్ నగరంలో ఉన్న పాఠశాల నుంచి సోమవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. పాఠశాల సిబ్బంది కృషి ఫలించిందని, 10వ తరగతి విద్యార్థులంతా మంచి ఫలితాలను అందుకున్నారని అన్నారు. ప్రథమ స్థానంలో ఎస్ ప్రవంతి, పి అనుశ్రీ, బి స్నేహ, ఎల్ మనీషా, జి మౌనికాలకు 600కి గానూ 572 మార్కులు చెప్పొన్నవచ్చాయని, ద్వితీయ స్థానంలో బి తేజస్విరికి 571 మార్కులు వచ్చేని తెలిపారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులంతా పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సంపాదించడంలో సిబ్బంది కృషి అభినందించ దగ్గరని అన్నారు.

జనసంద్రం మధ్య అచ్చెన్నాయుడు నామినేషన్

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యునిగా ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా జనసంద్రం మధ్య సోమవారం అచ్చెన్నాయుడు నామినేషన్ వేశారు.రానున్న ఎన్నికలలో టెక్కలి ఆసెంబ్లీ నుంచి పోటీ చేస్తున్న తనతో పాటు శ్రీకాకుళం ఎంపి అభ్యర్థి రామ్మోహన్ నాయుడు గెలుపు ఖాయమని అత్యధిక మెజార్టీ సాధించడమే లక్ష్యంగా పెట్టుకు న్నామని కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి నియోజకవర్గాన్ని గతంలో ఎంతో అభివృద్ధి చేసానని తనకి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారి గౌరవాన్ని పెంచానన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా అచ్చెన్నాయుడు నియో జకవర్గం నుంచి వచ్చామని ప్రజలు చెప్పుకుంటే వారికి గౌరవం దక్కేలా నడుచు కున్నానన్నారు. సమర్థవంతంగా పనిచేయడం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. అయితే టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి తనకి పోటీయే కాదన్నారు. ఆ వ్యక్తి ఎటువంటి వ్యక్తో టెక్కలి నియోజకవర్గ ప్రజలందరికి తెలుసు అన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు భారీ మెజార్టీతో తనను గెలిపించాలని అచ్చెన్నాయుడు కోరారు. అలాగే రామ్మోహన్ నాయుడును కూడా అత్యధిక మెజార్టీ ఈసారి టెక్కలి నుంచి అందించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడును మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని, జిల్లాలో అన్ని స్థానాలను ఎన్డీఏ కూటమిని ప్రజలు గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నామినేషన్ కార్య క్రమంలో టెక్కలి నియోజకవర్గ తెదేపా ముఖ్య నాయకులతో పాటు జనసేన, బిజెపిలోని కీలక నేతలు పాల్గొన్నారు.

NAME CHANGE

I DANNANA CHANDUBABU S/o. DANNANA LAKSHMU NAIDU , R/o. D.No. 13-9-121/2, Mangu vari tota, Srikakulam Town , Srikakulam Dis trict, A.P-532001. I Have Changed my Name from DAN-NANA CHANDUBABU (Old Name) to DAN-NANA CHANDU ARJUN KHANNA (New Name) Hence forth I am being Called as DANNANA CHANDU ARJUN KHAN-NA (New name) for all purposes.

విశాలాంధ్ర
శ్రీకాకుళం
పేజి : 2
మంగళవారం 23. ఏప్రిల్ 2024

పేదలకు మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి

జెడ్పీ చైర్పర్సన్, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ

విశాలాంధ్ర-కవిటీ: పేదల ప్రజలకు మంచిగా సేవలందిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించడానికి ప్రజలందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ ప్రజలకు తెలియపరిచారు. ఈ మేరకు సోమవారం కవిటి మండలంలో గల బిజీ పుట్టుగ పంచాయతీలోని గ్రామా లలో కవిటి మండలం ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,వైసిపి మండల నాయకులతో కలిసి పిరియా విజయ గడపగడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి విజయ మాట్లాడుతూ మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి ఓటర్లు మా మీద చూపించే ప్రేమ, ఆత్మీయతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఆత్మీయ పలకరింపులతో ఆశీర్వదిస్తున్న అవ్వతాతలతో పాటు గ్రామాలలోని ప్రజల మా ఓటు జగనన్నకే వేస్తామని వారి ముఖంలోని చిరునవ్వే చెబుతోందన్నారు. ఇంతటి ప్రజాధరణ కలిగిన జగనన్నను రెండవసారి ముఖ్యమంత్రి చేసుకుంటే ఇప్పుడు ఇచ్చిన దానికంటే రెండింతలు సంక్షేమాన్ని పేదలకు అందిస్తాడంటూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, స్థానిక సర్పంచ్ బద్రి ప్రకాష్, ఏఎంసి చైర్మన్ యన్ బాబు రావు, వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, ఎంపీటీసీ సభ్యులు పిరియా కృష్ణ, బెంధాలం శ్రీరామ్ ప్రసాద్, బెందాళం జయప్రకాష్, బల్లెడ సుమన్, వజ్జ ప్రసాద్, పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

24న ధర్మాన నామినేషన్

- పెద్దఎత్తున తరలి రావాలని వైసీపీ శ్రేణులకుపిలుపు
- జననాయకుడు జగన్ నాయకత్వం అవసరం

విశాలాంధ్ర-అరసవల్లి: వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం అసెంబ్లీ అభ్యర్థిగా ధర్మాన ప్రసాదరావు నామినేషన్ వేయనున్నారని ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుంచి వైసీపీ శ్రేణులకు, నాయకులకు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కళింగ వైశ్య, భేరి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు పిలుపునిచ్చారు. నగరంలోని టౌన్‌హాల్ వైసీపీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ధర్మాన ప్రసాదరావు ఈ నెల 24న ఉదయం 9.30 గంటలకు నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారైందని వారు తెలిపారు. ఒక చారిత్రక ఘట్టంగా ఈ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కమిటీ ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే శ్రీకాకుళం రూరల్, గారతో పాటు నగరంలోని 50 డివిజన్లలో విస్తృతంగా పర్యటించి ప్రచారాన్ని నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. 24న ఉదయం 9.30 గంటలకు వైసీపీ శ్రేణులు రూరల్, గార మండలాలు, శ్రీకాకుళం నగరానికి సంబంధించి 50 డివిజన్లకు చెందిన వైసీపీ శ్రేణులకు, నాయకులకు, అభిమానులు, ప్రజలు పసగాడ సూర్యనారాయణ మిల్లు జంక్షన్‌కు తరలి రావాలని పిలుపునిచ్చారు. 80 అడుగుల రోడ్డు మీదుగా కలెక్టరేట్ వాంబే కాలనీ వరకు ధర్మన ప్రసాదరావు ర్యాలీగా తరలి వెళ్తారని, అనంతరం అక్కడ హాజరైన అశేష

మాట్లాడుతున్న సూరిబాబు

జనవాహిని ఉద్దేశించి మంత్రి ధర్మాన మాట్లాడుతారని వారు తెలిపారు. అదే విధంగా ఈ నెల 23న జననేత జగన్‌మోహనరెడ్డి జిల్లా ముఖద్వారం పైడి భీమవరంలో మనమంతా సిద్ధం బస్సు యాత్ర ప్రవేశిస్తుందని ధర్మాన కష్ణదాస్ నాయకత్వంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు ప్రజలంతా తరలి రావాలని కోరారు. బాబు నాయకత్వం అంతా ప్రలోభాల పర్వం అని నాడు వైసీపీ ప్యాన్ గుర్తుపై గెలిచిన 23 ఎమ్మెల్యేలు, 3 ఎంపీలను టీడీపీలో అడ్డగోలుగా చేర్చుకున్నారని ఇప్పుడు వారికి ఆ పార్టీలో అడ్రస్ లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. అయితే అందుకు భిన్నంగా తనకు వ్యతిరేకంగా పని చేసిన వారిని సైతం సముచిత స్థానం కల్పించి గౌరవిస్తున్నారని ఇదే బాబుకు జగన్‌కు ఉన్న వ్యత్యాసమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు చిట్టి జనార్ధనరావు, గారమండల అధ్యక్షులు పీస గోపి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శిమ్మ రాజశేఖర్, వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎంవీ స్వరూప్, నగర వైసీపీ అధ్యక్షులు సాధు వైకుంఠం, మైనార్టీ సెల్ నాయకులు ఎంఎ బేగ్, ఎస్సీ సెల్ విభాగం నాయకులు పొన్నాడ రుషి, మండవిల్లి రవి, అంధవరపు కొండబాబు, ఎవీ రమేష్, బుర్రా మధు తదితరులు పాల్గొన్నారు.

కనిపించని ఆ దైవం కంటే.. కనిపెంచే తల్లిదండ్రులు మిన్న

– విశ్రాంత ఉపాధ్యాయులు మోహనరావు

విశాలాంధ్ర-కవిటీ: కనిపించని ఆ దైవం కంటే.. కని పెంచే తల్లిదండ్రులు మిన్న. అమ్మానాన్నలు దేవుళ్లతో సమానమని జన్మనిచ్చి ఇంతటి వారిని చేసిన తల్లిదండ్రులకు ఏమిచ్చిన రుణం తీర్చుకోగలమని ప్రత్యక్షదైవాలైన తల్లిదండ్రులకు పాఠశాలకు వెళ్లే ముందు దండం పెట్టి వెళ్లాలని విశ్రాంత ఉపాధ్యాయులు మోహన్ రావు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం మండలంలోని జగతి గ్రామంలో ఉన్న వీవీఆర్ విజ్ఞాన భారతి పాఠశాల ఆవరణంలో అమ్మానాన్న లకు పాద పూజ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జానకిరామయ్య మాట్లాడుతూ ఇటువంటి పాదపూజ కార్యక్రమం చక్కని మార్గాన్ని విద్యార్థులకు ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లితండ్రులకు పాద పూజ చేసి కాళ్లు కడిగి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఢిల్లేశ్వర రావు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉమిలాడ లో ఉత్తరాంధ్ర క్రికెట్ ప్రీమియం లీగ్ పోటీలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళిం ఈ మండలం ఉమిలాడ గ్రామములో శ్రీ శ్రీ శ్రీ అసిరితల్లి గ్రామదేవత పండగ మహెూత్సవములు సంధర్బంగా, ఉమిలాడ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఉత్తరాంధ్ర క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రికెట్ జట్టు యునియన్ యూత్, గ్రామస్తులు తెలిపారు. ఈ టోర్నమెంట్, ఈ నెల 23 నుంచి ఉమిలాడ క్రికెట్ గ్రౌండ్ లో ప్రారంభమౌతాయని, గెలుపొందిన జట్లకు ప్రధమ బహుమతి గా 50,000 రూపాయిలు, ద్వితీయ బహుమతి గా 30,000 బహుమతులు ఇస్తామని తెలిపారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనదలచిన వారు ఈ క్రింది నంబర్స్ కు ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోగలరు అని టోర్నమెంట్ నిర్వాహకులు కోరారు. ఫోన్ నంబర్లు 8919514974, 8374218780.

పది ఫలితాల్లో మన్యం విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-సీతంపేట: నేడు వెలువడిన 10 వ తరగతి ఫలితాలలో ఐటీడీఏ సీతంపేట పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు గురుకుల పాఠశాలల్లో 44 పాఠశాలల్లో 1708 మందికి గాను. 1675 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు ఉత్తీర్ణత 98.07శాతం గాఉంది. శత శాతం సాధించిన పాఠశాలలు 28 మన్యం లో 16శ్రీకాకుళంలో12 సాధించాయిఐటిడిఏ పరిధిలో 1 పాలక జ్యోత్స్న పెద్దమడి పాఠశాల 573 2 సవర.చిత్ర 569 ఆశ్రమ పాఠశాల పెద్దమడి మొగిలిపాటి.శిరీష 563 అశ్రమపాఠశాల పెద్దమడి మరియు టి చందు 563 ఏపీ ఆర్ బాయ్స్ సీతంపేట .అత్యధిక మార్కులు సాధించారు వీరిని ప్రాజెక్టు అధికారి కల్పన కుమారి ఐఏఎస్, డి డి అన్న దొరై అభినందించారు.

కొత్తూరు ఉత్తమ విద్యార్థిని నీలిమ ..టెన్త్ లో 580.మార్కులు...

కొత్తూరు: కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో. కొత్తూరు కు చెందిన బయ్యాల నీలిమ 580. /600 మార్కులు సాధించి ఉత్తమ విద్యార్థిని గా నిలిచారు.నీలిమ సామాన్య కుటుంబం కొత్తూరు.హైస్కూల్ల 86.6శాతం, కొత్తూరు ప్రభుత్వ హైస్కూల్ లో పదో తరగతి ఫలితాలు అశాజనకంగా ఉన్నాయి. మొత్తం 120మంది పరీక్షలు రాయిగా 104 మంది ఉత్తీర్ణులు అయినారు. ఇందులో ఐదు వందలు మార్కులు దాటిన వారు.17 మంది అని హై స్కూల్ హెచ్‌ఎం గోవిందా రావు మీడియా కు తెలిపారు.గత ఏడాది. టెన్త్ ఫలితాలు 55 శాతం ఈ ఏడాది 86.6శాతం అని అన్నారు.. వచ్చే ఏడాది శతశాతం ఫలితాలు సాధిస్తాం అని అన్నారు

పలాస నియోజకవర్గం గర్వించేలా అభివృద్ధి చేశా..

-మీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించండి - మంత్రి డా. అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస: నాకు రాజకీయ భిక్షనిచ్చిందే పలాస నియోజకవర్గం ప్రజలు. మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే నయ్యా... జగనన్న ఆశీర్వాదం తో మంత్రినయ్యా. ప్రతి ఒక్కరూ గర్వంగా తలెత్తుకునేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశా, ఇంకా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నా. 2019 లో గెలిపించారు. రెండో సారి పోటీ చేస్తున్న ఈ ఎన్నికల్లోనూ మీ బిడ్డగా భారీ మెజార్టీతో దీవించండి' అని పలాస నియోజకవర్గ ప్రజలకు వైసీపీ అభ్యర్థి, మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన నామినేషన్ వేసిన తరువాత ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనకున్న ధైర్యం, బలం, బలగం.. నాయకులు, కార్యకర్తలేనని స్పష్టం చేశారు. తామే అభ్యర్థి అన్నవిధంగా రేయింబవళ్లు శ్రమిస్తూ... మరోసారి మనస్ఫూర్తిగా దీవించాలని కోరారు.. నాడు పలాస ఎట్లుండేదో.. నేడు ఎట్లయ్యిందో... ప్రజలు ఆలోచించాలని సూచించారు. ర్యాలీ లో పాల్గొన్న ప్రతీ కార్యకర్తకి, నాయకులు కి, అభిమానులకి కృతజ్ఞతలు తెలిపారు.

ఐదవ రోజు ఏడు నామినేషన్లు - రెండు సెట్లు దాఖలు చేసిన తమ్మినేని

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస నియోజకవర్గంలో రా నున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఐదవ రోజు ఆరుగురు అభ్యర్థులు ఏడు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో తమ్మినేని సీతారాం రెండు సెట్ల నామినే షన్ దాఖలు చేయగా మిగిలిన అభ్యర్థు లు ఒక్కొక్క నామినేషన్ వేశారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సనపల అన్నాజీ రావు నామినేషన్ దాఖలు చేశా రు. యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తమ్మినేని సీతారాం రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్ ఆర్సిపి అభ్యర్థిగా తమ్మినేని వెంకట శ్రీ రామ చిరంజీవి నాగు నామినేషన్ వేశా రు. బహుజన సమాజ్ పార్టీ తరఫున లాస సోమేశ్వరరావు, జాతీయ చేతివృ త్తుల ఐక్యవేదిక పార్టీ రేవతి, ఇండిపెం డెంట్ అభ్యర్థిగా సనపల సురేష్ కుమార్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నిం గ్ అధికారి ఎం నవీన్ కు సోమవారం అందించారు. ప్రధాన పార్టీలు అభ్యర్థులు ఇప్పటికే నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారికంగా ఎన్డీఏ అభ్యర్థి కూన రవికుమార్ మంగ ళవారం నామినేషన్ దాఖలు చేయను న్నారు.

వైసీపీ అభ్యర్థి డా.సీదిరికి జన నీరాజనం

తొలి అడుగు...విజయ సంకేతం..!

విశాలాంధ్ర-పలాస: పలాస నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు సోమవారం జన జాతర మధ్య అట్టహాసంగా నామినేషన్ వేశారు. అనుకున్న ముహర్త సమయం మధ్యాహ్నం 12 గంటల సమయంలో నామినేషన్ వేసేందుకు ఆయన నివాసం ఉంటున్న గాయిత్రి మాన్సన్ ఎస్టేట్ లోని తన స్వగృహంలో భార్య శ్రీదేవితో కలిసి పూజలు నిర్వహించి, కాశీబుగ్గ టీకేఆర్ కళ్యాణ మండపం వద్దకు చేరుకున్నారు.అక్కడ నుండి కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి మీదుగా ఎమ్.పి. అభ్యర్థి పేడాడ తిలక్ తో కలిసి పలాస తహసీల్దార్ కార్యాలయం కు చేరుకున్నారు. వైసీపీ అభ్యర్థి డాక్టర్ సీదిరి అప్పలరాజు తన సోదరులు సీదిరి త్రినాథ్, సీదిరి చిరంజీవులు, పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, సీనియర్ వైసీపీ నాయకులు హనుమంతు వెంకటరావులు వెంట రాగ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి పలాస ఆర్డీవో భరత్ నాయక్ కు అందజేశారు. అలాగే ఆయన సతీమణి శ్రీదేవి వెంట సుజాత పండా, డొక్కరి దానయ్య, పాలిన శ్రీనివాస్ లు రాగ ఒక సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల చిట్టీ, సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు, పాలిన శ్రీనివాస్ యాదవ్, దువ్వాడ మధుకేశ్వరరావు, బొర బుజ్జి, చంద్రకళ, మందస మండల అధ్యక్షులు డొక్కరి దానయ్య, మామిడి నర్సింహమూర్తి, రాకేష్ రెడ్డి,డబ్బీరు భవాని శంకర్, బెల్లాల శ్రీను, ఉంగ సాయికృష్ణ, కొర్రాయి శ్రీకాంత్, మల్లా రవి, పోతనపల్లి హరి, చింతాడ మాధవరావు, దున్న సత్యం, అగ్గున సూర్యారావు,అందాల శేషగిరి లతో పాటు అధిక సంఖ్యలో పలాస, మందస, వజ్రపుకొత్తూరు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోండి

సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

విశాలాంధ్ర సంతబొమ్మాలి : ఓటర్లందరూ ప్రశాంతంగా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని టెక్కలి సబ్ కలెక్టర్ నురుల్ క్వామర్ అన్నారు. సోమవారం సాయంత్రం వడ్డువాడ గ్రామంలో ప్రజలందరితో ఓటు హక్కు వినియోగంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ రోజు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అధికారు లందరూ మీకు సహకరిస్తారని, మీ ఓటు హక్కును స్వతం త్రంగా, స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రముకు

వెళ్లి వినియోగించు కోవాలని కోరారు. ఆయనతోపాటు డిఎస్పి బాల చంద్రారెడ్డి, తాసిల్దార్ స్థానిక పంచాయతీ సర్పంచ్ గూట్ల మల్లేశ్వరరావు, ఎంపిటిసి మెండ త్రినాధరావు, స్థానిక గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

వేతనదారులు సమయపాలన పాటించాలి

విశాలాంధ్ర-పోలాకి: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వేతన దారులు సమయపాలన పాటించాలని మండల సహాయ పథకం అధికారి రమణరావు అన్నారు. సోమవారం మండలంలో గల ప్రియాగ్రహారంలో పనిచేస్తున్న వేతనదారులతో మాట్లాడారు. వేతనదారులు సమయపాలన పాటించాలని చెప్పారు. ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు సాయంత్రం మూడు గంటల నుంచి 5 గంటల వరకు ఉపాధి పనులు చేయాలని చెప్పారు.ఎండ వేడి దృష్టిలో ఉండడం వల్ల తగు జాగ్రత్తలు తీసుకునుటకు చర్యలు కోసం మార్పులు చేస్తున్నట్లు తెలిపారు. కూలీలు పనుల నిర్వహణ ఉష్ణోగ్రతపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని క్షేత్ర సహాయకుడు గొండ రమేష్ ను



సూచించారు.వేతన దారులు ఆలస్యంగా వస్తే తిరిగి పంపించాలని సక్రంగా పనులు నిర్వహించకపోతే క్షేత్ర సహాయకులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం విశాలాంధ్రతో మాట్లాడుతూ ప్రతిరోజు రెండు పంచాయతీలలో పనులుపై పర్యవేక్షణ చేపట్టాలని చెప్పారు.అన్ని పంచాయతీలలో ఉపాధి పనులు సంతృప్తిగా కొనసాగుతున్నట్లు చెప్పారు.

మణికొండ అన్నపూర్ణ జ్ఞాపకార్థం టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం కీర్తిశేషులు, మణికొండ అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త, ఆదినారాయణమూర్తి ఆధ్వర్యంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బమ్మిడి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టెస్ట్ రెండు స్థాయిల్లో వుంటుంది. మొదటి స్థాయిలో భాగంగా నరసన్నపేట, పోలాకి, జలుమూరు మండలాలల్లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం కల్పించడమైనది. ప్రతీ కేంద్రం నుండి 10మంది విద్యార్థులను సెలెక్ట్ చేసి, ఏప్రెల్, 30వ తేదీన జిల్లా కేంద్రంలో రెండవ స్థాయి ఫైనల్ పరీక్ష నిర్వహించబడునని శ్రీరామమూర్తి తెలిపారు. దీనిలో టాప్ ఫైవ్‌లో వచ్చే విద్యార్థులకు రూ.15.000, రూ.14,000, రూ.13,000,

పరీక్షా పత్రాలు ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ ప్రతినిధులు

రూ.12,000, రూ.11,000చొప్పున్నా బహుమతి ప్రధానం చేస్తారని అన్నారు. అలాగే రెండవ స్థాయిలో పాల్గొనే విద్యార్థులందరికీ శ్రీకాకుళం రానుపోనూ ఛార్జీలతో పాటు రూ.1,000విలువైన బహుమతి కూడా ఇస్తారన్నారు. పై పేర్కొన్న 3మండలాల నుండి ఈ టాలెంట్ టెస్ట్‌కు సుమారు 92మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షా పత్రాన్ని బమ్మడి శ్రీరామమూర్తి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ అబ్జర్వర్‌గా పార్వతీశ్వరరావు, కోరాడ వైకుంఠరావు, జి.రాము, ఉప్పాడ వాసు, టి.సుధీర్‌కుమార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయులు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

పలాసకి రాజు అప్పలరాజే

వై.కృష్ణమోహన్

విశాలాంధ్ర-మందస : పలాస నియోజకవర్గం ఎమ్మెల్యేగా మరోసారి మంత్రి అప్పలరాజు విజయం తధ్యమని మందస సీనియర్ వైసీపీ నాయకులు, న్యాయవాది వై.కృష్ణమోహన్ అన్నారు. మందసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అప్పలరాజు నామినేషన్‌కు మద్ధతుగా వచ్చిన జన సంద్రోహం చూస్తే ఆయన విజయం ఖాయమని స్పష్టంగా అర్ధమవుతుందని అన్నారు. టీడీపీ ఓటమిని అంగీకరించి, పలాస నియోజకవర్గ అభివృద్ధికి అప్పలరాజుతో కలిసి నడవాలని హితవు పలికారు.

శాంతమ్మ నామినేషన్ కు తరలివెళ్ళిన వైసిపి శ్రేనులు

విశాలాంధ్ర-కొత్తూరు : కలమట.రమేష్ బాబు ఆధ్వర్యంలో. సోమవారం నియోజక వర్గ వైఎస్సార్ సిపి అసెంబ్లీ అభ్యర్థి రెడ్డి శాంతి నామినేషన్ కూ మాకువరం గ్రామస్తులు తరలి వెళ్లారు.. జై రెడ్డి శాంతమ్మ జై జగన్ జై జై జగన్.. అంటూ నినాదాలు చేశారు.

నామినేషన్ వేసిన ఇండియా కూటమి అభ్యర్థి, మంత్రి

విశాలాంధ్ర-నరసన్నపేట: ఇండియా కూటమి అభ్యర్థి, మంత్రి, నరసింహ మూర్తి సోమవారం నామినేషన్ వేశారు. స్థానిక ఆర్.ఓ కార్యాలయానికి తన అనుచరులతో వెళ్ళి నామినేషన్ పత్రాలను ఆర్.ఓ, రామ్మోహన్‌రావుకు సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇండియా కూటమి రాష్ట్రంలో విజయం సాధిస్తుందని, ఆంధ్రప్రదేశ్‌కు విభజన హామీలు అమలు చేయించటమే కాకుండా రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక నిధులు తీసుకొచ్చేలా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, వై.ఎస్.షర్మిల కృషి చేస్తారని అన్నారు.

ఆర్ధిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య



విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక లక్ష్ముడుపేట వీధికి చెందిన ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు. సోమవారం పోలీసులు తెలిపిన వివరాలు మేరకు రీసు లక్ష్మణరావు (65) గత కొన్ని సంవత్సరాల నుండి ఆనారోగ్యతో సతమతమవుతున్నారని, ఇటీవల ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చారన్నారు. అనారోగ్యం కారణంగా విశ్వబ్రాహ్మణ వృత్తి చేయలేకపోవటంతో ఆర్థిక సమస్యలు అధికం కావటంతో గత మూడు రోజుల క్రితం వీధిలో వున్న బావిలో పడి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. మృతుడు, లక్ష్మణరావుకు భార్య, సరస్వతి, కుమార్తెలు, రోజాకుమారికి వివాహం కాగా, శ్రావణి వున్నారు. మృతుని భార్య సరస్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ, అశోక్‌బాబు తెలిపారు.

తల్లి కోసం తనయ

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : జెడ్పీ ఛైయిర్‌పర్సన్‌గా ఉంటూనే సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్ఛాపురం అసెంబ్లీ స్థానానికి వై.సి.పి తరపున బరిలో నిలిచిన పిరియా విజయ ప్రచారం నిరాటకంగా సాగిస్తున్నారు. సోమవారం ఆమె తనయ పిరియా శ్రుతి తాను సైతం అంటూ తల్లి కోసం స్థానిక పార్టీ కేడర్‌తో కలిసి ఓటర్ల గడపలు తొక్కి ఓటర్లను సహకరించి తన తల్లిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఖచ్చితంగా ఆ ప్రాంత వాసుల ఋణాన్ని మరుపకుండా ఉంటామని విజ్ఞప్తి చేసారు. 12,13వార్డుల్లో మున్సిపల్ ఛెయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షుడు బలివాడ ప్రకాష్ పట్నాయిక్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. తన తల్లి పిరియ విజయ, ఎమ్పీ అభ్యర్థి పేరాడ తిలక్‌ల గెలుపు కోసం 'ఫ్యాన్' గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ జే.సి.ఎస్ అధ్యక్షులు సాలిన డిల్లిరావు, కౌన్సిలర్లు తాడి ఆది రెడ్డి, బచ్చు జగన్, కాళ్ళ సత్యం, కాళ్ళ మనోజ్, నీలాపు డిల్లిరావు, బొండా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో 'బోర్డ్' స్కూల్ టాపర్ 'మెర్సీ'

విశాలాంధ్ర-నరసన్నపేట:స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల(బోర్డ్)కు చెందిన పైల మెర్సీ పది ఫలితాల్లో 585/600మార్కులు సాధించి బోర్డ్ స్కూల్ టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా సోమవారం బోర్డ్ స్కూల్ హెచ్‌ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో మొత్తం 152మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా, దీనిలో 128మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. 500మార్కులు సాధించిన విద్యార్థులు 21మంది వున్నారని అన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పాఠశాల హెచ్.ఎం, శ్రీనివాస్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేశారు.

572మార్కులు సాధించిన 'పల్లా శిరీషా'

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని, పల్లా శిరీషా పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 572మార్కులు సాధించింది. ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పైడి వెంకటరావు సోమవారం మాట్లాడుతూ పాఠశాలలో మొత్తం 102మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వీరిలో 90మంది విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులైనారని తెలిపారు. వీరిలో 550మార్కులు కైవసం చేసుకున్న విద్యార్థులు ముగ్గురు కాగా, 500మార్కులు సాధించిన విద్యార్థులు 12మంది వున్నారని అన్నారు. ప్రధమ శ్రేణిలో 63మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారని, లెక్కలు పరీక్షలో 100/100తెచ్చుకున్న విద్యార్థులు ఇద్దరు వున్నారని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాఠశాల హెచ్.ఎం, పి.వెంకటరావు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

పది ఫలితాల్లో 'శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్' ప్రతిభ

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. స్కూల్‌కు చెందిన తర్ర వ వ స్ క ం వ ా ం 587మార్కులు సాధించగా, వల్లా రవివర్మ 586, షావుకారి ఛరిష్మా 584,

కొండపల్లి నందిని, 582మార్కులు, చల్లా శిరీష 580మార్కులు కైవసం చేసుకున్నారు. అంతేకాకుండా 500మార్కులు దాటిన విద్యార్థులు 45మంది ఉండగా, 550మార్కులు సాధించిన విద్యార్థులు 27మంది వున్నారని అన్నారు. పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ స్కూల్ మేనేజ్‌మెంట్ సభ్యులు, బోర రామారావు, వెలమల భాస్కరరావు, పాగోటి లక్ష్మి, తర్ర సత్యన్నారాయణ అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో 89శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-పలాస: పలాస మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు 89శాతం ఉత్తీర్ణత సాధించారు. 997 మంది విద్యార్థులకు గాను 889 మంది ఉత్తీర్ణత సాధించారు. పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న మేఘన మహరణ 592 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానం కైవసం చేసుకుంది. పాఠశాలల్లో 265 మంది విద్యార్థులకు గాను 211 మంది ఉత్తీర్ణత సాధించారు. జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలల్లో వై.స్వాతి 590 మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. 31 మంది విద్యార్థులకు గాను 31 మంది ఉత్తీర్ణత సాధించారు. బొడ్డపాడు ఉన్నత పాఠశాలలో జె.ఇందు 577 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాలలో 57 మందికి గాను 57మంది ఉత్తీర్ణత సాధించారు. బ్రహ్మణతర్లా ఉన్నత పాఠశాలలో లోకనాథం వెన్నెల 563 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. 111 మంది విద్యార్థులకు గాను 101 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. చినబాడాం ఉన్నత పాఠశాలలో ఎం.ప్రణీత్‌రాజు 576 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. 89మంది విద్యార్థులకు గాను 80మంది ఉత్తీర్ణత సాధించారు. కాశీబుగ్గ ఉన్నత పాఠశాలల్లో టి.నాగసాయి పూజిత్ 585 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. 297 మంది విద్యార్థులకు గాను 268 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రంగోయి ఉన్నత పాఠశాలలో జి.సంధ్య 555 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. 72 మంది విద్యార్థులకు గాను 70 మంది ఉత్తీర్ణత సాధించారు. రెంటికోట ఉన్నత పాఠశాల గీతాంజలి పాణిగ్రాహి 575 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. 48 మంది విద్యార్థులకు గాను 45 మంది ఉత్తీర్ణత సాధించారు. పెదంచ ఉన్నత పాఠశాలలో పి.కుమారస్వామి 537 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచారు. 11 మంది విద్యార్థులకు గాను 10 మంది ఉత్తీర్ణత సాధించారు. టెక్కలిపట్నం ఉన్నత పాఠశాలలో పి.రూప 561 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. 16 మంది విద్యార్థులకు గాను 16మంది ఉత్తీర్ణత సాధించారు.

ప్రైవేటు పాఠశాలల్లో : కాశీబుగ్గ శ్రీచైతన్య పాఠశాలల్లో ఎస్.శ్రీకర్ 597 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. భాష్య పాఠశాలలో టి.సృజన 585 మార్కులు, గౌతమి హైస్కూల్‌లో బి.సంజాయ్ 582 మార్కులు, కాశీబుగ్గ లిటిల్ఏజెంట్స్ పాఠశాలలో ఆర్.నవదీప్, టి.గాయిత్రిలు 583 మార్కులు చొప్పున్న సాధించారు. మేధా హైస్కూల్‌లో వై.సాయిప్రియ 585 మార్కులు, మథర్‌థెరిస్సా హైస్కూల్‌లో బి.కీర్తి 589 మార్కులు, నారాయణ టెక్నో హైస్కూల్‌లో ఎన్.తనుశ్రీ 591 మార్కులు, శ్రీసాయిశిరీషా హైస్కూల్‌లో కె.ప్రవీణ్ 589 మార్కులు, ఎస్.బిఎస్.హైస్కూల్‌లో వి.దేవిశ్రీ ప్రసాద్ 584 మార్కులు, ఎస్.ఎఫ్.ఎస్ హైస్కూల్‌లో జె.హర్షిని 588 మార్కులు, స్మార్ట్ హైస్కూల్‌లో బి.శ్రీహర్ష 587 మార్కులు, శ్రీగురుకుల విద్యాలయంలో కె.నిఖిల్ కుమార్ 588 మార్కులు, శ్రీసాయి హైస్కూల్‌లో పోలాకి భార్గవి 589 మార్కులు, శ్రీసత్యసాయి విద్యావిహార్‌లో పి.సాయిత్ 592 మార్కులు, తపస్వీ హైస్కూల్‌లో ఎం.నిహాల్ 572 మార్కులు సాధించి ఆయా పాఠశాలల్లో టాపర్లుగా నిలిచారు.

మందస: సోమవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మందస జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో భాగ్యశ్రీ పండిట్ 596 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. సొండిపూడి జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో బొందల కావ్య 569 మార్కులు సాధించారు. మండలంలో 20 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు సంబంధించి 928 మంది విద్యార్థులు ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరు కాగా 858 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో ఎం.లక్ష్మణరావు తెలిపారు.

ఉత్తరాంధ్ర టాపర్ శ్రీకర్

విశాలాంధ్ర-పలాస: రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో కాశీబుగ్గకు చెందిన శ్రీ చైతన్య విద్యార్థి ఎస్ శ్రీకర్ 597/600 మార్కులు సాధించి ఉత్తరాంధ్ర జిల్లాల టాపర్ గా నిలిచాడు. సంతకవిటి మండలం వాసుదేవు పురం గ్రామానికి చెందిన శ్రీకర్ తండ్రి ఎస్.రామరాజు కాశీబుగ్గ శ్రీ చైతన్య కళాశాలలో ఏఓ గా పని చేస్తూండగా తల్లి లలిత గృహిణిగా ఉన్నారు. రామరాజుకు ఇద్దరు కుమారులు కాగా రెండో కుమారుడు అదే పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. జేఈఈ మెయిన్స్ వ్రాసి ఐఐటి లో కంప్యూటర్ సైన్స్ చదవడమే తన ధ్యేయమని శ్రీకర్ తెలిపారు. శ్రీకర్ అత్యధిక మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ఆదర్శ విద్యార్థులు టాఫ్

విశాలాంధ్ర-రణస్థలం :ఆంధ్ర ప్రదేశ్ ఎస్ఎస్‌సి బోర్డు సోమవారం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో మండలకేంద్రం కొండములగాంలో ఉన్న ఆదర్శపాటశాల విద్యార్థులు మండల టాఫర్‌లుగా నిలుశారు. కె శిరీష 591 మార్కులు,వి కిరణ్ 589మార్కులు, సుఫియాసాహిన్ 588 మార్కులు పి తనూష 588మార్కులుతో పాటు మరి కొంత మంది 14 మందివిద్యార్థులు 580 మార్కులు, 46మంది విద్యార్థులు 550 మార్కులు 82 మంది విద్యార్థులు 500 మార్కులు సాదించారు. అత్యధిక మార్కులు సాదించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి శ్రీధర్ తెలిపారు. అత్యదిక మార్కులు,ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయలు అభినందనలు తెలిపారు.

మండల టాఫర్‌గా సూర్య స్కూల్

విశాలాంధ్ర-రణస్థలం :ఆంధ్ర ప్రదేశ్ ఎస్ఎస్‌సి బోర్డు సోమవారం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో మండలకేంద్రంలో ఉన్న ప్రైవేటు పాటశాల సూర్య స్కూల్ విద్యార్థులు మండల టాపర్‌గా నిలుశారు. ఈ ఫలితాల్లో కరిమజ్జి జాహ్నవి 592 మార్కులతో మండల టాఫర్ లిశారు. అలాగే కొంపెల్ల శశాంక్ 590 మార్కులు, దన్నాన కళ్యాణ్ కుమార్ 589 మార్కులు, లావేటి వర్షిని 585



మార్కులుతో సూర్య స్కూల్ విద్యార్థులు సాదించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ జి సత్యమణి తెలిపారు. వీరు తో పాటు మరికొంత మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించారని అన్నారు. ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థులకు సూర్య స్కూల్ ప్రిన్సిపాల్ సత్యమణి, డైరెక్టర్ వెంకటరావు, ఉపాధ్యాయులు తదితరులు అభినందనలు తెలిపారు.

ప్రతిభ కనబర్చిన టెన్త్ విద్యార్థులు

హిరమండలం: మండలం లోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల ల పదివ తరగతి విద్యార్థులు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదివతరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు, మండలం లో 96 శాతం ఉత్తెర్ణ త సాధించారు , హిర మండలం ప్రభుత్వం ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాల,భగీరది పురం ఉన్నత పాఠశాల, గులుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, త ం ప ఉన్నత పాఠశాల, ఆవలింగి ఉన్నత పాఠశాల లు విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాల లు శాంతిని కేతన్, సన్ స్కూల్, కార్మెల్ స్కూల్స్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు, 584 మార్కులతో మండల టాపర్ గా హిరమండలం హైస్కూల్ విద్యార్థినిలిచారు.